కథ

# స్వాగతం

◆ మోర్తల ప్రభాకర్ రెడ్డి ◆

## "నీ పేరు?" అడిగింది రెస్క్యూ హోం సూపరింటెండెంట్ వనజాక్షి.

ఆమె ఓసారి తమాషాగా నవ్వి "సీత, అనసూయో అని ఆశలేం పెట్టుకోకండి. నా పేరు పల్లవి" అంది కుర్చీలో చొరవగా కూర్చుంటూ.

"వయస్సు?"

"ఆడవాళ్ళ వయస్సు అడక్కూడదని తెలీదా? ఫోర్టైండి, ఓ పాతిక వేసుకోండి"

"పెళ్ళయిందా?"

"ఒకప్పుడు .... అయినట్టుంది.... చాలా కాలం క్రితం గదా... సరిగ్గా గుర్తులేదు"

"ఏమిటా సమాధానం? సరిగ్గా చెప్పు"

"నిజం... సరే ఫ్లాష బ్యాక్‌లోకి వెళ్ళాల్సి ఉంటుంది... బహుశా నాకు పదహేనో, పదహారేళ్ళో అప్పుడు.... మా ఎదురింటి ప్లీడరు గుమాస్తా పరమేశం గారి రెండో అబ్బాయి నాగరాజుతో పరిచయం, ప్రేమగా మారి, ఓ రోజు గుళ్ళో పెళ్ళి చేసుకున్నాం. దేవుడూ, పూజారి రామశాస్త్రిగారు తప్ప మరో సాక్షం లేదు ఆ పెళ్ళికి. ఆ తర్వాత నేను నెల తప్పాను... నాగరాజు నా జీవితం నుంచి తప్పుకున్నాడు. దేవుడు, పూజారి ఇద్దరూ నా పక్షాన సాక్షం చెప్పలేదు... పెద్ద రభస జరిగింది ... ఆ రాత్రే నేను విజయవాడ పారిపోయాను..."

"నీకు... పిల్లలా...?"

"ఒక బాబు... ఇక్కడే హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్నాడు..."

"ఏం చదివావు..."

"పదవ క్లాస్ వరకు చదువుకున్నాను. సినిమ్యాటికే అనుకోనంటే... ఆ తర్వాత ప్రపంచాన్ని చాలా వరకూ చదివాను...అనుకుంటున్నాను".

"చూస్తే మంచి కుటుంబం నించి వచ్చినదాన్లా ఉన్నావ్...? ఏమిటీ పాడు పని...?"

"పాడు పనా? మీరు పొరపడుతున్నారు... ప్రపంచంలో ఏదీ వస్తువు మంచి — చెడు అని ఉండవ్... మన చూసే దృక్పథాన్ని బట్టి అవి ఉంటాయి. ది.సీజ్ ది ఓల్డెస్ట్ ప్రొఫెషన్ ఇన్ ది వరల్డ్... గతంలో ఎంతో మంది చేసారు... ప్రస్తుతం చేస్తున్నారు... భవిష్యత్తులో చేస్తారు..."

"అయినా లోకంలో బతకడానికి ఎన్ని మార్గాలు... అవకాశాలుండగా... ఇంత నీచమైన వృత్తినే ఎందుకెన్నుకున్నావ్... నువ్వు నిజంగా సంతోషంగా... గర్వంగా ఫీలవుతున్నావా? రేపు నీ కొడుక్కి నువ్వు వేశ్యవని తెలిస్తే...?" ప్రశ్నల వర్షం కురిపించింది వనజాక్షి ఉద్వేగంగా.

ఓ క్షణం పల్లవి ఆశ్చర్యంగా చూసింది. "ఆగండి... ఆగండి... ఇంత వరకూ మీరు అడిగారు... నేను చెప్పాను... మీకభ్యంతరం లేకపోతే నేనూ మిమ్మల్ని కొన్ని అడుగుతాను... చెబుతారా మేడమ్?"

వనజాక్షి కోపాన్ని తమాయించుకుంది. ఆమె చేత ఎలాగైనా తప్పు ఒప్పించాలనే ఆలోచనతో. అడుగు... నాకేం భయం... నీలాగా నేను... అంటూ మరేదో అనబోయి మనసు మార్చుకొని మౌనం వహించింది.

"ప్రొఫెషన్‌ని బహుశా తెలుగులో వృత్తి వ్యాపకమని అంటారనుకుంటాను... కరెక్టేనా మేడమ్? తలూపింది వనజాక్షి గత్యంతరం లేక.

"ఎవరైనా సాధారణంగా...ఐ రిపీట్ సాధారణంగా ఉద్యోగం ఎందుకు చేస్తారు?"

"డబ్బు కోసం ... లేదా..." అని మరో కారణం చెప్పబోయి ఊరుకుంది ఆమె సాధారణంగా అని నొక్కి పలికిన పదం గుర్తొచ్చి.

ఎవరిష్టమైనా లేదా ఏది లాభసాటిదో అలాంటి వృత్తిగానీ ఉద్యోగం గానీ ఎంచుకునే స్వేచ్ఛ మనిషికి ఉందా? లేదా?

ఉంది. అయితే అందుకు వ్యభిచారంలాంటి వృత్తి చేపట్టడం సబబని అంటావా? చట్టం వ్యభిచారాన్ని నేరం అని తీర్మానించింది. అందుకే నువ్వు ఇక్కడ ఉన్నావనే విషయం మరిచిపోవద్దు."

"ఒక్క నిమిషం... వ్యభిచారం చట్టవిరుద్ధమైన ఐ మీన్ Illegal నేరం కాదు. Immoral,

●●●

**ప్రభుత్వమే వ్యభిచారిణులకు లైసెన్సులు ఎందుకు ఇస్తోంది?**

●●●

లేదా నైతికపరమైన నేరం... అని చట్టమే చెబుతోంది. రెంటికే మీకూ, నాకూ ఉన్నంత తేడా ఉంది. మరి అంత ఘోరమైన నేరమే అయితే... ఈ ప్రభుత్వమే వ్యభిచారిణులకు లైసెన్సులు... డాక్టర్ సర్టిఫికెట్లు ఎందుకు జారీ చేస్తోంది. ఒక్కసారి పట్టుబడ్డ వాళ్ళని ఉరి తియ్యడమో, పదేళ్ళ కఠిన శిక్ష వెయ్యడమో ఎందుకు వేయడం లేదు? ఓ క్షణం వనజాక్షి తెల్లబోయి చూసింది. ''ఇల్లీగలో ... ఇమ్మోరలో... ఏదో ఒకటి... నేరం... నేరమే కదా... అదైనా ఎందుకు చెయ్యాలి?''

నైతికంగా తప్పు చెయ్యని వాళ్ళెవరు ఈ సమాజంలో... మీకు ఇద్దరు పిల్లలుంటే ఒకరిపట్ల పక్షపాతంగా వ్యవహరించడం తప్పుకదా? సినిమాకెళ్ళి, భర్తో భార్యో అడిగితే... అబద్ధం చెప్పడం తప్పుకదా? మీకు ఇష్టంలేని వాళ్ళమీద ఒకటికి నాలుగు కల్పించి ప్రచారం చెయడం తప్పుకాదా? ఇలా ఎన్నైనా చెప్పవచ్చు. అవన్నీ కోర్టు దృష్టికి వెళ్ళేంత తీవ్రమైన నేరాలుగానీ... వాటికి శిక్షలు గానీ లేకపోవచ్చు... అయినా తప్పు




తప్పేకదా?''

మాలాంటి వాళ్ళు లేకపోతే ఈ సమాజం మరింత దిగజారుతుంది. అసలు మేం చేస్తున్న సేవకి, మా శ్రమకి ప్రభుత్వం మాక్కూడా పద్మశ్రీ లాంటి బిరుదులివ్వాలి...''

''వేశ్యశ్రీ, వ్యభిచార శిరోమణి అనో అంటే బావుంటుంది... సిగ్గులేక పోతే సరి...'' కంపరంగా చూసింది వనజాక్షి.

''అదేంటి మేడమ్... అలా అంటారు... కొంతకాలం తిండి లేకపోయినా బ్రతగ్గలరేమో గాని, సెక్స్ లేకుండా ఉండగలిగే వాళ్ళు బహు తక్కువ... మనిషి అన్ని సుఖాల్లోకి దానికే అత్యంత ప్రాధాన్యతని ఇస్తాడు. బ్రహ్మచారులూ... పెళ్ళి అయ్యి కూడా భార్యలతో తృప్తి చెందని వాళ్ళు ఈ ప్రపంచంలో కోటానుకోట్లు వున్నారు. మాలాంటి వాళ్ళు లేకపోతే వాళ్ళ కోరికలు తీరక, తీర్చుకోడానికి సులభమైన మార్గం లేక వీళ్ళంతా ఎన్ని దారుణాలకైనా పాల్పడే అవకాశం ఉంది... కాదంటారా?''

## కథ



# నందమూరి 'నిపు ఎరవ్వ' సిద్ధం

యువరత్న బాలకృష్ణ, ఊర్వశి విజయశాంతి నటించిన 'నిపు ఎరవ్వ తొలికాపీ సిద్ధమయింది. చాలాకాలంగా షూటింగ్‌లోనే ఉన్న నిపు ఎరవ్వ క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా అనుకున్న ప్రకారం యువరత్న ఆర్ట్స్ ఈ చిత్రాన్ని తీశారు. స్టోరీ స్పాన్ ఎక్కువ కనుక కొంచెం ఆలస్యంగానే తీసినప్పటికీ సంతృప్తికరంగా వచ్చినట్లుగా మద్రాస్ నుండి సమాచారం అందింది.

\- మానేపల్లి సంపత్‌బాలకృష్ణ.

వనజాక్షిమౌనంవహించింది.

మానభంగాలు... అక్రమ సంబంధాలు... హత్యలూ... దోపిడీలూ... యింకా మరెన్నో ఘోరాలు. యిప్పటికన్నా పదిరెట్లు పెరిగిపోతాయి. మనిషిలో ఉన్న ఫ్రస్ట్రేషన్స్‌కి, కసికి, కోరికలకి ఏదో ఒక అవుట్ లెట్ కావాలి. ప్రెషర్ కుక్కర్‌కి సేఫ్‌టీ వాల్వ్ లేకపోతే ఏమౌతుంది? మేం సేఫ్‌టీ వాల్వ్‌లాంటి వాళ్ళం. అదలా ఉంచితే... మాలాంటి వాళ్ళు లేకపోతే, గొప్ప గొప్ప ప్రాజెక్టులు... ఇండస్ట్రీలు... మరెన్నో అభివృద్ధి పనులు స్థంభించిపోతాయి. ఓ ఆఫీసర్‌నో, మంత్రిగారినో మేం తృప్తి పరిస్తేనేగా పనులు జరిగేవి. ఆ రకంగా మేం సమాజాభివృద్ధికి పాటుపడుతున్నామా? లేదా? గుక్క తిప్పుకోకుండా మాట్లాడుతున్న పల్లవి వైపు వెర్రిగా చూస్తుండిపోయిందివనజాక్షి.

"సర్లెండి... అదలా ఉంచండి... మీ జీతమెంత?"

"మూడువేలచిల్లర"చెప్పిందివనజాక్షి.

అంటే యావేరేజ్‌గా రోజుకి వంద... మీ వారికిఎంతవస్తుంది?"

"నాలుగువేల పైనే..." విరాగ్గా అంది వనజాక్షి.

ఇద్దరికీ కలిపి ఏడు, పోని దాదాపు ఎనిమిది వేలు... అంటే రోజుకి, రెండు వందలా యాభై..మీ ఖర్చులుపోనుఎంతమిగులుతుందినెలకి".

"ఏమీ మిగలదు... అప్పు చెయ్యకపోతే అదే పదివేలు"బిగుసుగాఅందివనజాక్షి.

"నా సంపాదన ఎంతో తెలుసా? రోజుకి అన్ని ఖర్చులూ పోను ఐదువందలు" ఆఫ్ కోర్స్...నాలాగే మిగతా అందరి సంపాదన ఉంటుందని అనను. స్వతంత్రంగా చేసేవాళ్ళు... అందం... వయస్సు.. కాంటాక్ట్స్... వీటన్నిటినిబట్టే సంపాదన ఉంటుంది. ఎవరి కిందో ఊడిగం చేసే వాళ్ళ స్థితి వేరు... ఆ తేడా ఎక్కడైనా ఉంటుందనుకోండి. మీ విషయంలోనైనా....ఉద్యోగం చేస్తుంటే డబ్బు... బాధ్యతలూ ఒకలా ఉంటాయి... మీ స్వంత వ్యాపారం అయితే మరోలా ఉంటాయి కదా..." పల్లవి వాలామ్యాటర్ ఆఫ్‌ఫాక్ట్‌గాఅంది.

పల్లవి చెప్పిన మాటలకి ఆమెకి షాక్‌లా తగిలాయి... గిల్టీగా తలొంచుకుంది... తన అనుభవం గుర్తొచ్చి...

"అంతెందుకు... అసలు మీరు నిజమైన తృప్తి ఇంతవరకూ పొందారా... మీ ఇన్నేళ్ళ దాంపత్యంలో... ఏదో మొక్కుబడిగా జరిగే ఆ తంతు వల్ల నష్టపోయేదీ... కష్టపడేదీ... ప్రతిసారీ ఆడదే... మీ భర్త ఎంత అసహ్యంగా, అనాగరికంగా ప్రవర్తించినా అడ్డు చెప్పగలిగే ధైర్యం మీకుందా? అదే మా విషయంలో జరిగితే... అలాంటి వాళ్ళని మళ్ళీ తలెత్తకుండా చేసే ధైర్యం వాకచక్యం మాకున్నాయి. గట్టిగా ఒక్క అరుపు అరిస్తే తమ గుట్టు ఎక్కడ అందరికీ తెలిసిపోతుందో... పరువు బజార్న పడుతుందోనని వణికిచస్తారు"

"చూడు పల్లవి... నువ్వు ఎంతగా సమర్ధించుకున్నా... ముక్కు... మొహం తెలియనీ, నానా రకాల మగవాళ్ళతో వాళ్ళ అసహ్యమైన మాటలూ... ప్రవర్తనా భరిస్తూ... ఈ పని చేయడం ఎందుకు? మానెయొచ్చుకదా...?"

"మొగాళ్ళంతా ఒక్కటే... ముందే చెప్పాను ఇది నా వృత్తి అని. నా దగ్గర్నుంచి వాళ్ళకి కావల్సింది పొందుతారు... బదులుగా నాక్కావల్సింది ఇస్తారు... ఇక అసభ్యం... సుచీ, శుభ్రం అంటారా? మీ భర్తగారి పడకగదిలో భగవద్గీత చదువుతారా? ప్రతి రోజూ గెడ్డం గీసుకుని, స్నానం చేసి, పౌడర్, సెంట్ రాసుకుని మాత్రమే మిమ్మల్ని దగ్గరకు తీసుకుంటారా? ఏ విస్కీ వాసనో, సిగరెట్ వాసనో, చెమట కంపో...మరేదోమీఅనుభవంలోకిరాలేదా?"

వనజాక్షికి ఉక్రోషంగా ఉంది. పల్లవి తనువేసే ప్రశ్నకి తడుముకోకుండా జవాబులు చెబుతూ ఉండటం... తను ఓడిపోతుందేమోననే భయం వేధించసాగింది.

"ఆఖరి ప్రయత్నంగా నీ పిల్లాడు... నీ గురించి తెలిస్తే... ఏమనుకుంటాడు...? నిన్ను గౌరవిస్తాడా... వాడి అంచనాలు తప్పని తెలిసిన రోజు... ఏమవుతుంది?

పల్లవి వెంటనే జవాబు చెప్పలేదు... "వాడ్ని నేను నా సంతోషం కోసం కన్నాను... నా తృప్తి కోసం వాడ్ని పెంచుతున్నాను. వాడి భవిష్యత్ కోసం తగిన సదుపాయాలు ఏర్పాటు చేయడం నా బాధ్యతగా భావించి ఏర్పాటు చేస్తాను. వృద్ధాప్యంలో నన్నుద్ధరించాలనే పేరాశలేవి వాడి మీద పెట్టుకోలేదు. అందుకోసమే పెంచి, పోషిస్తే అది వ్యాపారం అవుతుంది. ఇకవాడు నా విషయం తెలిసి, అదో క్షమించరాని ఘోరంగా భావించి నాకు దూరం అవుతే... ఓ. కే. ఐ విష్ హిమ్. ఆల్ ది బెస్ట్. అయినా అందరికీఅన్నిఆశలూతీరతాయా?"

ఇంతలో ఫోన్ మ్రోగింది. వనజాక్షి రిసీవర్ ఎత్తింది. వెంటనే నిరాశగా అయింది. ఓకె మాడెమ్... యస్ మాడమ్... అలాగే.. ఇప్పుడే... లేదు... నేనే డ్రాప్ చేస్తాను.. మాడమ్..." మెల్లిగా పల్లవి వైపు చూసింది. మా డైరెక్టర్ గారినించి ఫోను... వెంటనే నిన్ను డిశ్చార్జ్ చెయ్యమని... ఎలా... మరేదోఅడగపోయిపల్లవినవ్వునిచూసిఆగిపోయింది.

"మీ డైరెక్టర్ గారి మొగుడూ మగాడేగా... ఆఫ్ట్రాల్ ఆయనే ఏం ఖర్మ... అంతకన్నా పెద్ద వాళ్ళే నా కస్టమర్స్...సర్లెండి... నేవెడతాను... వెళ్ళేముందు ఒక్కమాట... నే చెప్పింది ఆలోచించండి... మీకెప్పుడైనా ఈ జీవితం పట్ల అసంతృప్తి కలిగినా... మీ వారు వొదిలేసినా... ఖంగారు పడకండి... మా ప్రొఫెషన్ తలుపులు మీ కోసం స్వాగతం పలుకుతున్నట్టు ఎప్పుడూ తెరిచే ఉంటాయి..."